విశాలాంధ్ర

శ్రీ పొట్టిశ్రీరాములు

నెల్లూరు జిల్లా

సోమవారం 01, ఏప్రిల్ - 2024 4 పేజీలు

గెలుపే లక్ష్యంగా ముందుకు సాగాలి

ఎమ్మెల్యే మేకపాటి విక్రమ్ రెడ్డి విజ్ఞప్తి

విశాలాంధ్ర బ్యూరో నెల్లూరు : రాష్ట్రంలో జగనన్న సంక్షేమాన్ని ప్రతి కుటుంబానికి చేరవేశామని, మెనిఫెస్టోలో తెలిపిన 99 శాతం హామిలు అమలు చేసి ప్రతి ఒక్కరికి చేరవయ్యామని, రానున్న ఎన్నికల్లో గెలుపే లక్ష్యంగా అందరం సమిష్టిగా కష్టపడి పనిచేద్దామని ఆత్మకూరు ఎమ్మెల్యే మేకపాటి విక్రమ్ రెడ్డి అన్నారు. ఆదివారం ఆత్మకూరులోని ఎమ్మెల్యేమేకపాటి క్యాంపు కార్యాలయంలో మున్సిపల్ పరిధిలోని 3, 17 వార్డులకు చెందిన ముస్లీం మైనారిటి నాయకులు వైఎస్సార్సీపీలో చేరారు. ఎమ్మెల్యే మేకపాటి వారికి పార్టీ కండువాలు కప్పి సాదరంగా పార్టీలోకి ఆహ్వానించారు. ఎమ్మెల్యే మేకపాటి విక్రమ్ రెడ్డి మాట్లాడుతూ రాష్ట్రంలోని తెలుగుదేశం పార్టీ బిజెపితో పొత్తు పెట్టుకున్న అనంతరం మైనారిటిలు వైఎస్సార్సీపీకిమద్దతు ప్రకటించడం చాలాచోట్ల అధిక మైందని పేర్కొన్నారు. సీఏఏ లాంటి వాటిని అమలు చేసిన బిజెపి పార్టీతో టీడీపీ జతకట్టి అసంబద్ధత కూటమి తో ప్రజలను ఓట్లు అడిగేందుకు వస్తున్నారని, జగనన్న సంక్షేమం అందుకున్న ప్రతి ఒక్కరూ వారికి బుద్ధి చెప్పా లని, రానున్న ఎన్నికల్లో 175కు 175 స్థానాల్లో విజయం సాధించేలా అందరం కష్టపడి పనిచేద్దామన్నారు.

అంతర్జాతీయ ప్రమాణాలతో దగదర్తి ఎయిర్ పోర్టు : విజయసాయిరెడ్డి

విశాలాంధ్ర బ్యూరో నెల్లూరు : కావలి నియోజకవర్గం దగదర్తిలో అంతర్జాతీయ ప్రమాణాలతో ఎయిర్ పోర్టు నిర్మాణం చేపడతామని రాజ్యసభ సభ్యులు, నెల్లూరు వైఎస్సార్ కాంగ్రెస్ పార్టీ ఎంపీ అభ్యర్థి విజయసాయి రెడ్డి అన్నారు. ఈ మేరకు ఆదివారం ఎన్నికల ప్రచా రంలో భాగంగా దగదర్తి మండలం వెలిపోడు వద్ద నిర్వహించిన భారీ బహిరంగ సభలో పార్టీ నియో జకవర్గ ఎమ్మెల్యే అభ్యర్థి రామిరెడ్డి ప్రతాప్ కుమార్ రెడ్డి, రాజ్యసభ సభ్యులు బీదా మస్తాన్ రావు, ఇతర ముఖ్య నేతలతో కలిసి పాల్గొన్నారు. ఈ సందర్భంగా ప్రజలను ద్దేశించి మాట్లాడుతూ దగదర్తి ఎయిర్ పోర్టులో సరుకు రవాణా కొరకు ప్రత్యేక కార్గో సర్వీస్, ఎయిర్ క్రాఫ్ట్ రిపేర్ సదుపాయాలు ఏర్పాటు చేసి హైదరాబాద్ ఎయిర్ పోర్టుకు దీటుగా అభివృద్ధి చేస్తామని అన్నారు. 2018లో దగదర్తి ఎయిర్ పోర్టుకు చంద్ర బాబు స్థాపన చేశాడని అనంతరం వైఎస్సా ర్సీపీ అధికారంలోకి వచ్చాక దాని నిర్మాణం చేపట్టకుండా చంద్రబాబుకు సంబంధించిన ఎయిర్ పోర్టు కాంట్రాక్టర్లు అడ్డుపడ్డారని అన్నా రు. ప్రస్తుతం ఎయిర్ పోర్టుకు సంబంధించి భూసేకరణ, ఇతర సమస్యలు పరిష్కరించు కున్నామని తెలిపారు. 2024లో అధికారం లోకి వచ్చిన తరువాత ఎయిర్ పోర్టు నిర్మాణం తప్పక చేపడతామని దైవసాక్షిగా ప్రమాణం చేస్తున్నామన్నారు. దగ్గర్లో రామాయపట్నం పోర్టు ఇప్ప టికే నిర్మాణం పూర్తికాగా మరోవైపు విమానాశ్రయం నిర్మాణం కానుండడంతో అనుబంధ పరిశ్రమలు పెద్ద ఎత్తున ఏర్పడతాయన్నారు. కావలిలో ఇండస్ట్రియల్ స్పెషల్ ఎకనామిక్ జోన్ ఏర్పాటు చేస్తామని హామీ ఇచ్చారు. అలాగే కావలికి రింగ్ రోడ్డు నిర్మాణం చేపడ తామని అన్నారు. మరోవైపు సాగునీటి ప్రాజక్టులు ముంగమూరు కెనాల్ (సీఎం కెనాల్), దగదర్తి రాచర్ల పాడు కెనాల్ (డీఆర్ కెనాల్) పూర్తి చేసి కావలి నియో జక వర్గాన్ని సస్యశ్యామలం చేస్తామని అన్నారు. భవిష్యత్‌లో కావలి రూపురేఖలు మారనున్నా యని, నెల్లూరు నగరానికి ధీటుగాకావలి అభివృద్ధి చెందుతుందన్నారు దగ

2

నమ్మకానికి మారుపేరు, భయం-భక్తికి ప్రతిరూపాలు ఆర్యవైశ్యులు

ఆర్యవైశ్యుల ఆత్మీయ సమావేశంలో నారాయణ, వేమిరెడ్డి అభిభాషణ

విశాలాంధ్ర బ్యూరో నెల్లూరు : నమ్మకానికి మారుపేరుగా భయం-భక్తికి ప్రతిరూపాలుగా ఆర్యవైశ్యులు నిలుస్తారని రాజ్యసభసభ్యులు, నెల్లూరుపార్లమెంట్‌టీడీపీ-జనసేన-బీజేపీ ఉమ్మడి అభ్యర్థి వేమిరెడ్డి ప్రభాకర్‌రెడ్డి, మాజీ మంత్రి, సిటీ టీడీపీ ఎమ్మెల్యే అభ్యర్థి డాక్టర్ పొంగూరు నారాయణ అన్నారు. నెల్లూరు నగర నియోజకవర్గ పరిధిలోని 44వ డివిజన్ ఆచారివీధి క్లాత్ మర్చంట్ హాల్‌లో ఆర్యవైశ్యుల ఆత్మీయ సమావేశం జరిగింది. ఈ కార్యక్రమా నికి ముఖ్యఅతిథులుగా ఎంపీ అభ్యర్థి వేమిరెడ్డి ప్రభాకర్ రెడ్డి, మాజీ మంత్రి, సిటీ టీడీపీ ఎమ్మెల్యే అభ్యర్థి డాక్టర్ పొంగూరు నారాయణ హాజరయ్యారు. 44వ డివిజన్ టీడీపీ ఇన్‌చార్జ్,నెల్లూరు పార్లమెంట్వాణిజ్యవిభాగం అధ్యక్షులు దర్శి హరికృష్ణ ఆధ్వర్యంలో జరిగిన ఆత్మీయ సమావేశంలో నెల్లూరు బులియన్ మర్చంట్ అసోసి యేషన్, ఫ్యాన్సీ అండ్ జనరల్ మర్చంట్ అసోసి యేషన్, క్లాత్ మర్చంట్ అసోసియేషన్ అధ్యక్షులు, సభ్యులతో పాటు అధికసంఖ్యలో 44వ డివిజన్ ఆర్య వైశ్యులు పాల్గొన్నారు. డాక్టర్ పొంగూరు నారాయణ, వేమిరెడ్డి ప్రభాకర్‌రెడ్డిలతో పాటు డిప్యూటీ మేయ ం ద్రూప్ కుమాం్ యాదవ్, మున్సిపల్ మాజీ చైర్‌పర్సన్ తాళ్లపాక అనురాధ,టీడీపీ ముఖ్యనేతలనుఘనంగా సత్క రించారు. ముందుగా నారాయణ, వేమిరెడ్డిలు ఆర్య వైశ్యులతో కలిసి జ్యోతిప్రజ్వలన చేశారు. అనంతరం అమరజీవి పొట్టిశ్రీరాములు చిత్రపటానికి పూలమాలలు వేసి ఘన నివాళులర్పారు. ఈ సందర్భంగా డాక్టర్ పొం గూరు నారాయణ మాట్లాడుతూ ఆర్యవైశ్యులు ప్రశాంత వాతావరణం కోరుకుంటారని తెలిపారు. వ్యాపారులు చేసుకుని జీవించే ఆర్యవైశ్యులకు భద్రత, భరోసాతో పాటు ఆర్థికంగా చేయూతనివ్వాల్సిన అవసరం ఎం తైనా ఉందన్నారు. తాను మంత్రిగా ఉన్న సమ యంలో చంద్రబాబు ఆదేశాల మేరకు దేశ విదేశాల్లో తిరిగి నప్పుడు పలు

2

డంపింగ్ యార్డ్ పొగతో జనం ఉక్కిరిబిక్కిరి...?

ప్రజల ప్రాణాలంటే లెక్కలేదా ?

డంపింగ్ యార్డ్ తరలింపులో ఐదేళ్లుగా వైసిపి నిర్లక్ష్యం

టీడీపీ ప్రభుత్వం రాగానే వెంటనే సమస్య పరిష్కరిస్తాం

చెత్తడంపింగ్‌ను పరిశీలించిన ఇంటూరి నాగేశ్వరరావు

విశాలాంధ్ర-కందుకూరు రూరల్ : కందుకూరు పట్టణంలోని గుర్రంవారిపాలెం ప్రాంతానికి సమీపంలో, ఇళ్లకు దగ్గరగా ఉన్న డంపింగ్ యార్డ్ నుంచి రెండు రోజుల నుంచి పొగ, దుమ్ము విపరీతంగా వస్తూ స్థానికులను ఉక్కిరిబిక్కిరి చేస్తోంది. ముఖ్యంగా చిన్నారులు, వృద్ధులు కాలుష్యంతో అల్లాడి పోతున్నారు. కందుకూరు నియోజకవర్గ టిడిపి, జనసేన,బిజెపి ఉమ్మడి అభ్యర్థి ఇంటూరి నాగేశ్వరరావు , ఆదివారం ఉదయం డంపింగ్ యార్డ్ ప్రాంతాన్ని పరిశీలించి స్థానికులతో మాట్లాడి వారి బాధలు విన్నారు. అక్కడినుంచి మున్సిపల్ కమిషనర్‌తో ఫోన్లో మాట్లాడారు. తరచుగా ఇక్కడ చెత్త తగలబడుతుండడం వల్ల వచ్చే పొగతో ఈ ప్రాంత వాసుల ప్రాణాలు ప్రమాదంలో ఉన్నాయని, ప్రస్తు తం డంపింగ్ యార్డ్ చుట్టూ ఇళ్లు ఎక్కువగా ఏర్పాటు కావడం వల్ల డంపింగ్ యార్డును ఇక్కడ నుంచి పట్టణం వెలుపలకు తరలించాల్సిన అవసరం ఉందన్నారు. చెత్త డంపింగ్‌కు వేరేచోట స్థలం కేటాయించినా, ఇంకా ఎందుకు తరలించలేదని నాగేశ్వరరావు ప్రశ్నించారు. వీలైనంత త్వర గా సమస్యను పరిష్కరించాలని కోరారు. అనంతరం నాగేశ్వరరావు మీడియాతో మాట్లాడుతూ రోజురోజుకి చెత్త సమస్య తీవ్రమవుతున్నా ఐదేళ్ల నుంచి వైసీపీ ప్రభు త్వం అసలు పట్టించుకోలేదని తీవ్ర స్థాయిలో విరుచుకుపడ్డారు. ప్రజల ప్రాణాలు

2

సంక్షేమం, రాష్ట్రాభివృద్ధి చంద్రబాబుతోనే సాధ్యం

- ప్రచారంలో జనాన్ని ఆకట్టుకుంటున్న కావ్య క్రిష్ణారెడ్డి
- కావలి పట్టణం 18, 23వార్డులలో ప్రచారం
- సమస్యలు తెలుసుకుంటూ, పరిష్కార హామీలు ఇస్తూ ముందడుగు
- జననీరాజనాలు అందుకుంటున్న కావ్య క్రిష్ణారెడ్డి

విశాలాంధ్ర - కావలి : అప్పుల ఊబిలో కూరుకు పోయిన రాష్ట్రం గాడిలో పడాలన్నా, రాష్ట్రం అభివృద్ధి చెందాలన్నా, ప్రజలకు సంక్షేమ పథకాలు అందాలన్నా నారా చంద్రబాబునాయుడు ని ముఖ్య మంత్రిగా చేసుకోవాలని కావలి అసెంబ్లీ టీడీపీ - జనసేన - బీజేపీ ఉమ్మడి అభ్యర్థి కావ్య క్రిష్ణారెడ్డి అన్నారు. ఆదివారం కావలి పట్టణంలోని 18, 23 వార్డులలో ఆయన ఇంటింటి ప్రచారం నిర్వహిం చారు. ప్రజలతో మమేకమైవుతూ జనాన్ని ఆకట్టు కుంటూ ప్రచారం నిర్వహించారు. 18వ వార్డు ఇంచార్జి శానం హరి, 23వ వార్డు ఇంచార్జి వర్ధినేని వెంకటేశ్వర్లు నాయుడు ఆధ్వర్యంలో వార్డుల ప్రజలు ఆయనకు బ్రహ్మ రథం పట్టారు. పూల వర్షం కురిపిస్తూ, బాణా సంచా పేలుస్తూ ఆయనకు స్వాగతం పలికారు. ప్రతి ఒక్కరినీ ఆప్యాయంగా పలకరిస్తూ, వారి సమస్యలు తెలుసుకుంటూ, పరి ష్కార హామీలు ఇస్తూ క్రిష్ణారెడ్డి ఇంటింటికి ప్రచారం నిర్వహించారు. ఈ సందర్భంగా క్రిష్ణారెడ్డి మాట్లాడుతూ కావలి లో పదేళ్లుగా ఎమ్మెల్యేగా ఉన్న రామిరెడ్డి ప్రతాప్ కుమార్ రెడ్డి అభివృద్ధిని విస్మరిం చారన్నారు. గ్రావెల్ దందా, ఇసుక మాఫియా, ప్రభుత్వ, ప్రైవేట్ భూముల కబ్జా చేయడం తప్ప నియోజకవర్గంలో ఎలాంటి అభివృద్ధి చేయలేద న్నారు. చంద్రబాబు ముఖ్యమంత్రి అయితే రాష్ట్రాభి వృద్ధిచెందుతుందని, యువతకు ఉపాధి లభిస్తుం దన్నారు. చంద్రబాబు ప్రజలకు అందించబోయే సంక్షేమ పథకాలను ఆయన ప్రజలకు వివరించారు. కావలి పట్టణంలో తాను చేయబోయే పనులకు సంబందించిన మ్యానిఫెస్టోలను వివరించారు. కావలి ఎమ్మెల్యేగా నన్ను, ఎంపీగా వేమిరెడ్డి ప్రభా కర్ రెడ్డి లను అఖండ మెజారిటీతో గెలిపించాలని కోరారు. ఈ కార్యక్రమంలో తెలుగుదేశం, బీజేపీ, జనసేన రాష్ట్ర, జిల్లా, నియోజకవర్గ, మండల, వార్డు నాయకులు అభిమానులు పాల్గొన్నారు.

ఉద్యోగుల పోరాట ఫలితమే వేతన సవరణ : రాంబాబు

విశాలాంధ్ర బ్యూరో నెల్లూరు : నెల్లూరు జిల్లా బ్యాంకు ఉద్యోగుల సమ న్వయ సంఘం ఆధ్వ ర్యంలో ఆదివారం జెట్టి శేష రెడ్డి విజ్ఞాన్ కేంద్రంలో ఆదివారం సమావేశంఏర్పాటు చెయ్యడం జరిగింది.ఈ కార్యక్రమంలో బ్యాంక్ ఉద్యోగులకు సంబంధించిన 12వ వేతన సవరణ ఒప్పందం మీద సభ్యులకువివరించారు. ఈ కార్యక్రమంలో ఆల్ ఇండియా బ్యాంకు ఎంప్లాయీస్ అసోసియేషన్ జాతీయ కార్యదర్శి, ఆంధ్రప్రదేశ్, తెలంగాణా బ్యాంక్ ఉద్యోగుల సమాఖ్య ప్రధాన కార్యదర్శి బిఎస్ రాంబాబుముఖ్యఅతిథిగా పాల్గొ న్నారు. ఈ సమావేశంలో 12 వేతర ఒప్పందం లో పాల్గొన్న సింహపురి నివాసి ఉదయకుమార్ లు మాట్లా డుతూ వేతన ఒప్పందం పై యూనియన్ తరపున సుదీర్ఘ పోరాటం చేసి రోజు కొంతమేరకు విజయం సాధించిన పూర్తిస్థాయిలో విజయం సాధించేందుకు నిరంతరం పోరాడ వలసిన అవసరం ఎంతైనా ఉందని వారన్నారు. అదే విధంగా భవిష్యత్తులో బ్యాంకుల మనుగడ ప్రస్తుత ప్రభుత్వంలో కష్ట సాధ్యమని వాటిని కాపాడుకోవాల్సిన బాధ్యత మన అందరి పైన ఉందన్నారు. ఈ సమావేశంలో రమణ ప్రసాద్ సుమన్ తదితరులు ప్రసంగించగా జిల్లా నలుమూలల నుండి అత్యధిక అధిక సంఖ్యలో బ్యాంకు ఉద్యోగులు మహిళా ఉద్యోగులు హాజరై ఈ సమావేశాన్ని జయప్రదం చేశారు

దగదర్తి ఎయిర్ పోర్టు : విజయసాయిరెడ్డి

(మొదటి పేజీ తరువాయి)
దర్తి-బుచ్చిరెడ్డిపాలెం రోడ్డు నిర్మాణం చేపడతామని అన్నారు. నెల్లూరు పార్లమెంట్ నియో జకవర్గం పరిధిలోని ఏడు అసెంబ్లీ నియోజకవర్గాల అభివృద్ధికి ప్రత్యేక మేనిఫెస్టో రూపొం దించామని, పార్ల మెంట్ నియోజకవర్గం పరిధి లోని ప్రతి ఇంటికీ మేనిఫెస్టో అందిస్తామని అన్నారు. మేనిఫెస్టోలో ఇచ్చిన హామీలు తప్పక నెరవేరుస్తామని అన్నారు. ఈ మేరకు ఎంపీగా తననూ, ఎమ్మెల్యేగా రామిరెడ్డి ప్రతాప్ కుమార్ రెడ్డిని గెలిపించాలని కోరారు. కావలి నియోజకవర్గం పార్టీ ఎమ్మెల్యే అభ్యర్థి రామిరెడ్డి ప్రతాప్ కుమార్ రెడ్డి మాట్లాడుతూముఖ్యమంత్రిజగన్మోహన్ రెడ్డిఇచ్చిన మాట ప్రకారం సంక్షేమ పథకాలు అందించి పేదల బ్రతుకుల్లో వెలుగులునింపారనిఅన్నారు. పేదలకు మెరుగైన విద్య, వైద్యం అందించారని, ప్రతి గ్రామంలో సచివాలయం వ్యవస్థ ఏర్పాటు చేసి ప్రభుత్వ సేవలు ప్రజలు ముంగిటకే తెచ్చారని అన్నారు. ఈ కార్యక్రమంలో రాజ్యసభ సభ్యులు బీదా మస్తాన్ రావు పాల్గొన్నారు. అంతకు ముందు సున్నం బట్టి వద్ద విజయసాయి రెడ్డికి భారీ ఎత్తున స్వాగతం పలకి అక్కడి నుంచి వెలిపోడు జంక్షన్ వరకు బైక్ ర్యాలీ నిర్వహించారు. బైక్ ర్యాలీలో విజయ సాయి రెడ్డి స్వయంగా బైక్ నడిపి కార్యకర్తల్లో ఉత్సాహాన్ని నింపారు. ఈ మేరకు వెలిపోడులో కార్యకర్తలతో నిర్వహించిన ఆత్మీయ సమావేశంలోమాట్లాడుతూ వైఎస్సార్ కాంగ్రెస్ పార్టీలో అన్ని పదవుల్లోనూ 50 శాతం మహిళలకు అవకాశం ఇచ్చిందని, అలాగే బీసీ, ఎస్సీ, ఎస్టీ, మైనార్టీ వర్గాలకు పార్టీ పదవుల్లో, ప్రభుత్వ పదవుల్లో, మంత్రి వర్గ కూర్పులో ప్రాధాన్యత ఇచ్చారని అన్నారు. పదవుల్లో పార్టీ కేడర్ కు సైతం ప్రాధాన్యత దక్కిందని అన్నారు. పార్టీ కేడర్ కు తాము ఎల్లవేళలా అందుబాటుటో ఉంటామని,మీ సమస్యల పరిష్కారమే ధ్యేయంగా పనిచేస్తామని అన్నారు. భవిష్యత్‌లో కావలి అభివృద్ధితో రూపురేఖలు మారిపోనున్నాయని,ఈమేరకు జగన్‌ను గెలిపించు కోవాల్సిన బాధ్యత ప్రజలకు తెలియజేయాలని కోరారు. ఈ కార్యక్రమంలో రాజ్యసభ సభ్యులు, బీదా మస్తాన్ రావు, దగదర్తి మండలకన్వినర్,సుకుమార్ రెడ్డి,సిద్దారెడ్డి, తాళ్లూరు ప్రసాద నాయుడు,జెసిఎస్ మండల కన్వినర్ అనిల్ కుమార్రెడ్డి,తిరుపతయ్య పాల్గొన్నారు.

భక్తికి ప్రతిరూపాలు ఆర్యవైశ్యులు

(మొదటి పేజీ తరువాయి)
విషయాలను గమ నించానన్నారు. ఆయా దేశాలవారితో సమా వేశమై నప్పుడు వారు ప్రధానంగా రెండు విషయాలను ప్రస్తా విసా రని, వాటిలో ఒకటి ప్రశాంత వాతావరణం గురించి కాగా, రెండవది కేంద్రంతో ఉన్న సంబంధాలపై ఆరాతీస్తారని చెప్పారు. అంతే స్థానికంగా ప్రశాంత వాతావరణం ఉంటే వ్యాపారాలు గానీ, పరిశ్రమలు గానీ, ఫ్యాక్టరీలు గానీ డెవలప్‌మెంట్ జరుగుతాయన్నది జగమెరిగిన సత్యమని తెలిపారు. పరిశ్రమలు ఏర్పాటు అయితే డెవలప్‌మెంట్‌తో పాటు ప్రభుత్వానికి ట్యాక్స్ రూపంలో ఆదాయం వస్తుందని, కానీ ఇక్కడ జరుగుతున్న అరాచక పాలనతో పరిశ్రమలు మరోక ప్రాంతానికి తరలిపోతున్నాయని ఆవేదన చెందారు. ఆర్యవైశ్యులను గత టీడీపీ ప్రభుత్వంలో ఎన్నో విధాలా ప్రాధాన్యత ఇచ్చామన్నారు. రానున్నఎన్నికల్లో టీడీపీప్రభుత్వానికి ఆర్యవైశ్యులుఅండగానిలిస్తేప్రభుత్వం అధికారంలోకి రాగానే ఆర్యవైశ్యలకు అండగా ఉంటామని చెప్పారు. ఇరువర్గాలవారితో మాట్లాడి సర్వోదయ కాలేజి సమస్య పరిష్కరిస్తామన్నారు. రానున్న ఎన్నికల్లో ఎంపీగా వేమిరెడ్డిని, సిటీ ఎమ్మెల్యే తనకు మద్దతు ఇచ్చి అత్యధిక మెజార్టీతో గెలిపించాలని ఆయన ఆర్యవైశ్యులను కోరారు. రాజ్యసభసభ్యులు వేమిరెడ్డి ప్రభాకర్‌రెడ్డి మాట్లాడుతూ సమాజంలోని ఆర్యవైశ్యులు ప్రత్యేక గౌరవం ఉందన్నారు. ఆర్యవైశ్యులు ప్రధానంగా నీతి నిజాయితీగా ఉంటారని, భయం భక్తి కలిగిన వారు ఆర్యవైశ్యులని కొనియాడారు. తనకు ఆర్యవైశ్యులంటే ప్రత్యేక అభిమానమని చెప్పారు. తాము నిర్వహిస్తున్న ఎన్నికల ప్రచారానికి విశేష స్పందన వస్తుండడం చాలా సంతో షంగా ఉందన్నారు. 2019 ఎన్నికల్లో అవగాహన లేకపోవడం వల్లనే నారాయణను గెలిపించు కోలేకపోయామని విచారం వ్యక్తం చేశారు. తామెప్పుడు ప్రజలకు అందుబాటులో ఉంటామని భరోసా ఇచ్చారు. ఈ కార్యక్రమంలో ఫ్యాన్సీఅండ్ జనరల్ మర్చంట్ అసోసియేషన్ అధ్యక్షులు టి.మల్లికార్జున్‌రావు, క్లాత్మర్చంట్ అసోసియేషన్ అధ్యక్షులు టి.వి.కిషోర్, నెల్లూరు బులియన్ మర్చంట్ అసోసియేషన్ అమరా మోహన్‌రావు, ఆటోమొబైల్ అధ్యక్షులు సత్యంల తోపాటు గోపి, శ్రీధర్, బాలాజీ, ప్రకాష్, కోట మధుసూదన్‌రావు, భాస్కర్, వంశీ, శ్రీనివాసులు, సురేష్ రవి హజరత్‌తోపాటు అధిక సంఖ్యలో ఆర్యవైశ్యులు పాల్గొన్నారు.

డంపింగ్ యార్డ్ పొగతో జనం ఉక్కిరిబిక్కిరి...?

(మొదటి పేజీ తరువాయి)
అంటే ప్రభుత్వానికి లెక్కలేకుండా పోయిందని, ఇది ఒక చెత్త ప్రభుత్వమని నాగేశ్వరరావు విమర్శించారు. చెత్త మీద పన్ను వేయడమే కాక, అదే చెత్తతో ప్రజల జీవితాలతో ఆడుకుంటున్నారని ఆగ్రహం వ్యక్తం చేశారు. టిడిపి కూటమి ప్రభుత్వం అధికారంలోకి రాగానే కొద్ది రోజుల్లోనే డంపింగ్ యార్డును ఇక్కడ నుంచి తరలిస్తామని ఆయన హామీ ఇచ్చారు. నాగేశ్వరరావు వెంట పట్టణ పార్టీ అధ్యక్షులు దామా మల్లేశ్వరరావు, మండల పార్టీ అధ్యక్షులు నార్నే రోశయ్య, పట్టణ ప్రధాన కార్యదర్శి ముచ్చు శ్రీను, ఉపాధ్యక్షుడు వడ్డెళ్ళ రవిచంద్ర, పార్టీ నాయకులు నాదెళ్ల వెంకట సుబ్బారావు, కంద్రా మాల్యాద్రి, చిలకపాటి మధు, గుర్రం మాల్యాద్రి, గుర్రం మల్లికార్జున, చుండూరి శ్రీను, సవిడిబోయిన వెంకటకృష్ణ, షేక్ మున్నా, రూబీ ఇంకా పలువురు నాయకులు ఉన్నారు.

సాగరంలో ఇంట్లో చోరీ

విశాలాంధ్ర-అనంతసాగరం: మండలకేంద్రమైన అనంతసాగరంలోని పీర్ సాహెబ్ పేటలో శనివారం రాత్రి చోరీజరిగింది. దుండగులు రెండు లక్షలు నగదు చోరీచేసారని బాధితులు అనంతసాగరం పోలీసులకు సమాచారం ఇవ్వడంతో సంఘటన స్థలాన్ని చేరుకొని పరిశీలించారు. కేసు నమోదు చేసుకుని విచారిస్తామని పోలీసులు తెలిపారు.

రాతి యుగం నుండి స్వర్ణ యుగం వైపు నడిపిస్తా..!

వింజమూరు ప్రజాగళం విజయవంతం.. ధన్యవాదాలు ఉదయగిరి ఉమ్మడి ఎమ్మెల్యే అభ్యర్థి కాకర్ల సురేష్

విశాలాంధ్ర-ఉదయగిరి : రాష్ట్ర ముఖ్యమంత్రి వైఎస్ జగన్మోహన్ రెడ్డి పాలనలో రాష్ట్రం రాతియుగంగా మారిందని, సార్వత్రిక ఎన్నికల్లో తెలుగుదేశం జనసేన బిజెపి ఉమ్మడి ప్రభుత్వం వస్తుందని రాతియుగం నుండి స్వర్ణ యుగం వైపు పరిపాలన సాగించేందుకు నారా చంద్రబాబు నాయుడు డ్రైవర్ గా పని చేస్తానని చెప్పడం హర్షనీయం అని తెలుగుదేశం జనసేన బిజెపి ఉమ్మడి ఎమ్మెల్యే అభ్యర్థి కాకర్ల సురేష్ పేర్కొన్నారు. వింజమూరు మండల పరిధిలోని బొమ్మ రాజు చెరువు సమీపంలో ఉన్న నియోజకవర్గ తెలుగుదేశం పార్టీ కార్యాలయంలో ఆదివారం విలేకరుల సమావేశంలో కాకర్ల సురేష్ మాట్లాడుతూ ఈనెల 29వ తేదీన మాజీ ముఖ్యమంత్రి నారా చంద్రబాబు నాయుడు ప్రజల చైతన్యం కోసం తలపెట్టిన ప్రజా గళం 40 వేలతో విజయవంతం చేయడం పట్ల ప్రతి ఒక్కరికి పేరుపేరునా ధన్యవాదాలు తెలిపారు. పోలీస్, వివిధ శాఖల జిల్లా, మండల స్థాయి అధికారులందరికీ కృతజ్ఞతలు తెలియ జేశారు. అదేవిధంగా తెలుగుదేశం, జనసేన,బిజెపి నాయకులు, కార్యకర్తలు అభిమానులు మహిళలకు అభినందనలు తెలియజేశారు. ప్రజా గళం సభలో చంద్రబాబు నాయుడు మెట్ట ప్రాంతానికి వరాల జల్లు కురిపించారని ఆయనను ముఖ్య మంత్రి చేసుకుంటే మన నియోజకవర్గ అన్ని విధాల అభివృద్ధి చెందుతుందన్నారు. ముఖ్యంగా తాగు సాగునీరు పరిశ్రమలు ఉదయగిరి కోట పర్యాటక కేంద్రం, వింజమూరు సమ్మర్ స్టోరీస్ ట్యాంకు, సీతారాంసాగర్ సోమశిల హై లెవెల్ కెనాల్ మహిళలకు ఉద్యోగ అవకాశాలు కల్పిస్తానని హామీ ఇచ్చిన సంగతి అందరికీ తెలిసిందేనన్నారు. మే 13న జరిగే ఎన్నికల్లో ఉదయగిరి కోటపై తెలుగుదేశం జెండా ఎగరడం ఖాయమని నేను ఎక్కడికి వెళ్ళినా ప్రజలు బ్రహ్మరథం పడుతున్నారన్నారు. వేమిరెడ్డి ప్రభాకర్ రెడ్డిని ఎంపీగా నన్ను ఎమ్మెల్యేగా గెలిపించాలని ప్రార్థించారు. అంతకుముందు బిజెపి నియోజకవర్గ ఇంచార్జ్ కదిరి రంగారావు మాట్లాడుతూ ఉదయగిరి కోటపై తెలుగుదేశం జెండా ఎగరడంతో పాటు ఎన్డీఏ ప్రభుత్వం వస్తుందన్నారు. జనసేన రాయలసీమ జిల్లాల ఇంచార్జ్ మరియు ఉదయగిరి నియోజకవర్గం పాయింట్ అఫ్ కాంటాక్ట్ కొట్టే వెంకటేశ్వర్లు మాట్లాడుతూ ప్రజల స్పందన అపురూపంగా ఉందని ఒక విజన్ ఉన్న నాయకుడు చంద్రబాబు అన్నారు. పవన్ కళ్యాణ్ సారధ్యంలో ఎన్డీఏ ప్రభుత్వం కోసం శక్తి వంచన లేకుండా జనసైనికులు పనిచేయాలన్నారు. ఎమ్మెల్యేగా కాకర్ల సురేష్‌ను, ఎంపీగా వేమిరెడ్డి ప్రభాకర్ రెడ్డిని గెలిపించి మన సత్తా చాటాలని పిలుపునిచ్చారు.

యనమలవారి దిన్నెలో విజయసాయి రెడ్డి,ఖలీల్ అహ్మద్‌లు ప్రచారం

విశాలాంధ్ర బ్యూరో నెల్లూరు : వైయస్సార్ కాంగ్రెస్ పార్టీకి అత్యంత బలంగా ఉన్న యనమల వారి ది లో రాజ్యసభ సభ్యులు,వైసీపీ నెల్లూరు పార్లమెంట్ అభ్యర్థి వేణుబాక విజయ్ సాయి రెడ్డి నెల్లూరు నగర అభ్యర్థి ఖలీల్ అహ్మద్‌లకు ఘన స్వాగతం పలికారు. స్థానిక కార్పొ రేటర్ ఊటుకూరు నాగార్జున ఆధ్వర్యంలో వందలాదిమంది వైసీపీ కార్యకర్తలు వారికి స్వాగతం పలికారు. ఈ సందర్భంగా యనమల వారి దిన్నె లోని ప్రాంతాలకు వెళ్లి వైసీపీ గత ఐదేళ్లుగా అమలు చేసిన వివిధ సంక్షేమ పథకాలను స్థానిక ప్రజలకు వివరించారు. రాబోయే సార్వత్రిక ఎన్నికల్లో వైసీపీకి అండగా నిలవాలని విజ్ఞప్తి చేశారు. స్థానిక బాబా సాహెబ్ అంబేద్కర్ విగ్రహంతో పాటు మహనీయుల విగ్రహాలకు పూలమాలలు వేశారు. ఈ కార్యక్రమంలోవైసీపీజిల్లా అధ్యక్షుడు పర్వత రెడ్డి చంద్ర శేఖర్ రెడ్డి, వైసీపీ నెల్లూరు నగర నెల్లూరు నగరానికి చెందిన నాయకులు కార్యకర్తలు పాల్గొన్నారు.

ఇఫ్తార్ ఇందులో వైసీపీ రూరల్ ఎమ్మెల్యే అభ్యర్థి ఆదాల

విశాలాంధ్ర బ్యూరో నెల్లూరు : పవిత్ర రంజాన్ మాసం పరిష్కరించుకొని 35వ డివిజన్ పొదలకూరు రోడ్ లోని మస్ జీద్ ఏ హమీద్ మసీదులో ఆదివారం సాయం త్రం రూరల్ మైనారిటీ నాయకులు కంతర్ అలీ ఆధ్వర్యంలో ఏర్పాటుచేసిన ఇఫ్తార్ ఇందులో నెల్లూరు రూరల్ నియోజకవర్గం నుండి వైఎస్ఆర్సిపి అభ్యర్థిగా పోటీ చేస్తున్న ఆదాల ప్రభాకర్ రెడ్డి ముఖ్య అతిథిగా పాల్గొన్నారు. ముస్లిం సోదరులకు కలిసి ఆయన ప్రత్యేక ప్రార్థనలు చేశారు. ఈ కార్యక్రమంలో 34వ డివిజన్ ఇంచార్జ్ షేక్ రియాజ్, మైనారిటీ నాయకులు ఉమర్ ముస్లిం మైనారిటీ పెద్దలు, పలువురు ముస్లిం సోదరులు పాల్గొన్నారు.

సాగరంలో ఘనంగా ఈస్టర్ డే

విశాలాంధ్ర-అనంతసాగరం: మండలంలోని సోమశిల, అనంత సాగరం, చిలకల మర్రి, మంగుపల్లె,రేవూరు గ్రామాలలో ఆదివారం ఈస్టర్డే ను ప్రజలు ఘనంగా జరుపుకున్నారు. తొలుత భక్తులు క్రైస్తవ గీతాలను ఆలపించి ప్రార్థనా మందిరాలలో వివిధ కార్యక్రమాలు ఏర్పాటు చేశారు.. ఈ సందర్భంగా దైవ సేవకులు మాట్లాడుతూ ఏసుక్రీస్తు సిలువ వేసిన రోజు నుంచి మూడో రోజు ఆదివారం మరణాన్ని జయించి సమాధి నుంచి తిరిగి లేచినరోజునే ఈస్టర్ డే అని భక్తులకు వ్యాఖ్యానించారు.

వైయస్సార్ కాంగ్రెస్ పార్టీలో భారీ వలసలు

విశాలాంధ్ర-ఉదయగిరి : మండల పరిధిలోని అప్పసముద్రం గ్రామానికి చెందినవ పలువురు టీడీపీ నుంచి ఆదివారం వైసీపీ యువ నాయకుడు మేకపాటి అభినవ్ రెడ్డి సమక్షంలో వైయస్సార్ కాంగ్రెస్ పార్టీలో చేరినారు సందర్భంగా ఆయన మాట్లాడుతూ పార్టీ మీకు అండగా ఉంటుందని ప్రాధాన్యతనిస్తుందని అన్నారు తన తండ్రి మేకపాటి రాజగోపాల్ రెడ్డి అదేవిధంగా ఎంపీ అభ్యర్థి విజయసాయి రెడ్డి ని అత్యధిక మెజార్టీతో గెలిపించాలని కోరారు ఈ కార్యక్రమంలో వైయస్సార్ కాంగ్రెస్ పార్టీ నాయకులు కార్యకర్తలు పాల్గొన్నారు.

బీసిలకు అండగాతెలుగుదేశం - వేమిరెడ్డి

విశాలాంధ్ర బ్యూరో నెల్లూరు : పార్టీ స్థాపించి నప్పటి నుండి తెలుగు దేశం బీసిలకు అండగా ఉంటూ వారి అభ్యున్నతికి పాటు పడిందని, త్వరలో జరిగే ఎన్నికల్లో బీసిలు కీలకపాత్ర పోషించి టిడిపి విజయానికి కృషి చేయాలని తెలుగుదేశం పార్టీ నెల్లూరు ఎంపి అభ్యర్థి వేమిరెడ్డి ప్రభాకర్ రెడ్డి అన్నారు. రచయిత మోహన్ రాజు వారి బృందం రూపొందించిన జయహో బీసి వీడియోనువారి నివాసంలో వేమిరెడ్డి ప్రభాకర్ రెడ్డి విడుదల చేశారు. వీడియో మొత్తాన్ని తిలకించి మురళీ మోహన్ రాజు బృందాన్ని అభినందించారు. త్వరలో జరిగే ఎన్నికల్లో క్రియాశీలక పాత్ర పోషించి టీడీపీ విజయానికి కృషి చేయాలని పిలుపునిచ్చారు. ఈకార్యక్రమంలో ఆనందయ్య తదితరులు పాల్గొన్నారు.

సువిధయాప్తో వేగంగా అనుమతులు

విశాలాంధ్ర బ్యూరోనెల్లూరు : 2024 సార్వత్రిక ఎన్నికల్లో పోటీచేసే వివిధ రాజకీయ పార్టీలకు చెందిన అభ్యర్థులు తమ ఎన్నికల ప్రచారం కోసం అధికారుల నుంచి వేగంగా, ఎటువంటి వ్యయ ప్రయాసలు లేకుండా అనుమతులు పొందేందుకు భారత ఎన్నికల సంఘం సువిధ సింగిల్ విండో యాప్‌ను ప్రవేశపెట్టింది. 2024 సార్వత్రిక ఎన్నికల నేపథ్యంలో ర్యాలీలు, ఊరేగింపులు వంటివి నిర్వహించే పలు రాజకీయ పార్టీల అభ్యర్థులు ఎన్నికల సంఘం అనుమతిని తీసుకునేందుకు సువిధ యాప్ ను వినియోగించుకోవచ్చు. అభ్యర్థులు 48 గంటలకు ముందు దరఖాస్తులు చేసుకుంటే, 24 గంటల్లోనే అధికారులు అనుమతులు జారీ చేస్తారు. రిజిస్ట్రేషన్ చేసుకున్న పార్టీల నుండి పోటీ చేసే అభ్యర్థులు అనుమతుల కోసం సువిధ యాప్ సింగిల్ విండో పద్దతిలోదరఖాస్తు చేసుకున్న24గంటల్లో అనుమతులను అధికారులు మంజూరు చేస్తున్నారు. అలాగే అన్ని అసెంబ్లీ నియోజకవర్గాలకు సంబంధించిన రిటర్నింగ్ ఆఫీసర్ కార్యాలయాల వద్దనే అనుమతి తీసుకునేందుకు వీలుగా కూడా సువిధ కౌంటర్ ను జిల్లా యంత్రాంగం ఏర్పాటు చేసింది. ఎన్నికల ప్రవర్తన నియమావళి అమలులో అన్ని విధాల జిల్లా యంత్రాంగానికి సహకరించాలని అధికారులు కోరుతున్నారు.

2న జలదంకి మండల టీడీపీ రోడ్ షో, బహిరంగ సభ

విశాలాంధ్ర-జలదంకి : ఈ నెల 2వ తేదీ (మంగళవారం) జలదంకి మండల తెలుగుదేశం పార్టీ ఆధ్వర్యంలో సాయంత్రం 4 గంటలకు రోడ్ షో, బహిరంగ సభ నిర్వహిస్తామని జలదంకి మండల పార్టీ ఒక ప్రకటనలో వెల్లడించింది. బ్రాహ్మణ క్రాక పంచాయతీ పరిధిలోని తొమ్మిదవ మైలు సెంటర్ నుంచి బీకే అగ్రహారం మీదుగా బ్రాహ్మణ క్రాక వరకు రోడ్ షో నిర్వహిస్తామని, అనంతరం బ్రాహ్మణక్రాకలో బహిరంగ సభ నిర్వహిస్తామన్నారు. ఈ కార్యక్రమానికి ముఖ్య అతిథులుగా నెల్లూరు టిడిపి, బిజెపి జనసేన పార్టీల ఉమ్మడి ఎంపీ అభ్యర్థి వేమిరెడ్డి ప్రభాకర్ రెడ్డి, కావలి అభ్యర్థి దగ్గు మాటి వెంకట కృష్ణారెడ్డి, ఉదయగిరి అభ్యర్థి కాకర్ల సురేష్, కావలి మాజీ శాసనసభ్యులు ఒంటేరు వేణుగోపాల్ రెడ్డిలకు స్వాగతం పలుకుతూ ఈ కార్యక్రమం నిర్వహిస్తామన్నారు. మండలంలోని అన్ని పంచాయతీల లోని టిడిపి ,జనసేన, బిజెపి పార్టీల నాయకులు, అభిమానులు, కార్యకర్తలు, ప్రజలు అత్యధిక సంఖ్యలో హాజరై కార్యక్రమాన్ని విజయవంతం చేయాలని ఆయన కోరారు.

కాకర్ల సురేష్ ఆదేశాలతో ప్రసాదు కుటుంబానికి సర్పంచు ఆర్థిక సాయం

విశాలాంధ్ర-కొండాపురం: మండలంలోని ఉప్పలూరు గ్రామపంచాయతీ మానికి చెందిన మార్తాలా ప్రసాద రావుఅనే(36) సంవత్స రాల యువకుడు, అనుకో కుండా హార్ట్ ఎటాక్ తో అకాల మరణం చెందారు, మన ఆయనకు చిన్న పాప ఉన్నది, హృదయాలు చెలించే స్థితిలో ఆ కుటుంబం ఉంది. ఈ విషయాన్ని ఉదయగిరి నియోజకవర్గ ఉమ్మడి అభ్యర్థి అయిన కాకర్ల సురేష్ దృష్టికి తీసుకుని వెళ్లింది. ఆయన ఆ గ్రామ సర్పంచ్ మండల కన్వీనర్‌కు ఆ కుటుంబానికి తగిన న్యాయం చేయాలని సూచించారు. వెంటనే వారు స్పందించి ఆ గ్రామాన్ని సందర్శించి ఆ కుటుంబాన్ని పరామర్శించారు. వాళ్లలో ధైర్యం నింపటానికి, ఆ గ్రామ సర్పంచ్ వలేటి కొండలరావు రూ.20,000, మండల కన్వీనర్ మామిళ్ళపల్లి ఓంకార్ రూ.10,000 తక్షణ సహాయంగా రూ.30 వేలు ఆర్థిక సహాయం చేశారు, అలాగే ఆ పాప విద్య నిమిత్తం పార్టీ తరఫున ఎన్‌టీఆర్ ట్రస్ట్ నుండి పూరి స్థాయిలో విద్య అందిస్తామని హామీ ఇచ్చారు. ఈ కార్యక్రమంలో గ్రామ నాయకులు, కార్యకర్తలు పాల్గొన్నారు.

ఆక్స్ ఫర్డ్ స్కూల్‌లో ఘనంగా వార్షికోత్సవం

విశాలాంధ్ర-కందుకూరు రూరల్ : కందుకూరు పట్టణంలోని పామూరు రోడ్‌లోని బీఆర్ ఆక్స్ ఫర్డ్ ఒలింపియాడ్ స్కూల్‌లో శనివారం రాత్రి ప్రైమరీ విద్యార్థుల 10వ వార్షికోత్సవ సంబరాలు అంగరంగ వైభవంగా నిర్వహించారు. ఈ కార్యక్రమంలో ముఖ్య అతిథిగా ప్రముఖ సైకాలజిస్ట్,నేషనల్ మెమరీ చాంపియన్,చైల్డ్ ఎడ్యుకేషన్ ఫ్యామిలీ కౌన్సిలర్ జేఎస్‌పి రాజ్ " పాల్గొన్నారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ పిల్లల్ని తల్లిదండ్రులు ఎలా పెంచాలి, పిల్లలతో తల్లితండ్రులు ఎలా ప్రవర్తించాలి,నేటితరం పిల్లలు నేర్చుకోవాల్సిన విషయాలను తెలియపరిచారు. ఈ కార్యక్రమంలో విద్యాసంస్థల చైర్మన్ ఉన్నం భాస్కరరావు,కరస్పాండెంట్ బి.వెంకటేశ్వర్లు,డైరెక్టర్స్ జి.బాల భాస్కర రావు,బి.నరేంద్ర బాబు, ఉపాధ్యాయు,విద్యార్థులు,తల్లితండ్రులు పాల్గొన్నారు.

కావ్య క్రిష్ణారెడ్డికి వైకుంఠపురం ప్రజల మద్దతు

విశాలాంధ్ర - కావలి : అసెంబ్లీ టీడీపీ - జనసేన - బీజేపీ ఉమ్మడి అభ్యర్థి కావ్య క్రిష్ణారెడ్డి కి కావలి పట్టణంలోని వైకుంఠపురం ప్రజలు మద్దతు తెలిపారు. పెద్ద ఎత్తున విచ్చేసిన వైకుంఠపురం ప్రజలు ఆదివారం క్రిష్ణారెడ్డి ని కలసి తమ సమస్యలు తెలిపారు. నీటి సమస్య ఉందని, వర్షాకాలం అనపగుంట పొంగి ఇళ్లలోకి నీరు వస్తుందని, పెద్దపవని రైల్వే ఫ్లై ఓవర్ బ్రిడ్జి పూర్తి కాక ప్రయాణానికి ఇబ్బందులు పడుతున్నామని తమ ఆవేదన వ్యక్తం చేశారు. అనంతరం క్రిష్ణారెడ్డి మాట్లాడుతూ 10 సంవత్సరాలుగా ఎమ్మెల్యే గా ఉన్న ప్రతాప్ కుమార్ రెడ్డి ఎలాంటి అభివృద్ధి చేయలేదని, మరో సారి ఆయనకు ఓటు వేస్తే కావలి ఏమవుతుందో ఒకసారి ఆలోచించాలని అన్నారు. నన్ను ఎమ్మెల్యేగా, వేమిరెడ్డి ని ఎంపీగా గెలిపిస్తే కావలి నియోజకవర్గాన్ని అభివృద్ధి చేసి చూపుతానని అన్నారు. పెద్దపవని ఫ్లై ఓవర్ పూర్తి చేస్తామని, ప్రతి ఇంటికీ కుళాయి నీటిని అందిస్తానని, అనపగుంట నుండి ఇల్లు ముంపుకు గురికాకుండా కాంక్రీట్ వాల్ నిర్మిస్తానని తెలిపారు. చంద్రబాబు నాయుడును ముఖ్యమంత్రిగా చేసుకుంటే వచ్చే ప్రయోజనాలను వివరించారు. ఒక్క అవకాశం కల్పించాలని, ఆశీర్వదించాలని కోరారు. మద్దతు తెలపడానికి వచ్చిన ప్రతి ఒక్కరికీ ఆయన ధన్యవాదములు తెలిపారు..

ఇసుక రీచ్‌లో వాహనాలు సీజ్

విశాలాంధ్ర-అనంతసాగరం : మండలంలోని సోమశిల సమీపంలో పడమటి కుమ్మంపాడు ఇసుక రీచ్‌లో ఆదివారం సాయంత్రం సబ్, రెవిన్యూ అధికారులు దాడులు నిర్వహించారు. ఎన్నికల కోడ్ అమలులో ఉన్నందున ఇసుక తవ్వకాలు జరుగుతుండగా స్థానికులు ఇచ్చిన ఫిర్యాదుతో అధికారులు రీచ్ ను సందర్శించారు ఈ మేరకు నాలుగు హిటాచి యంత్రాలు,ఏడు లారీలను స్వాదినం చేసుకుని సోమశిల పోలీస్ స్టేషన్ కు తరలించి కేసు నమోదు చేయించారు. ఈ దాడుల్లో డిప్యూటీ తాసిల్దార్ గిరీష్, ఆర్ ఐ రమేష్ వీఆర్వో ప్రభాకర్ తదితరులు పాల్గొన్నారు.

సోమిరెడ్డి సమక్షంలో పలు గ్రామాల నుండి టిడిపిలో చేరిక

విశాలాంధ్ర-ముత్తుకూరు : మండలంలోని పలు గ్రామాలకు చెందిన వైసిపి కార్యకర్తలు ఆదివారం సోమిరెడ్డి నివాసంలో టిడిపి కండువాలు కప్పుకున్నారని ఆయా గ్రామాల టిడిపి నాయకులు తెలిపారు. ఈ మేరకు మాజీ మంత్రి సోమిరెడ్డి చంద్రమోహన్‌రెడ్డి వివిధ గ్రామాల నుంచి టీడీపీలో చేరిన వారికి సాదరంగా ఆహ్వానం పలికారు.కృష్ణపట్నం అరుంధతి వాడకు చెందిన 22 కుటుంబాలు, కృష్ణపట్నం ఆర్కాట్ పాలెం కు చెందిన 19 కుటుంబాలు, ముసునూరు వారి పాలెం కు చెందిన 27 కుటుంబాలు, పైనాపురం పంచాయతీకి చెందిన 10 కుటుంబాలు వైసిపి పార్టీని వీడి టిడిపిలో చేరారు.

ఆయా గ్రామాల నాయకులు ఏ కొల్లు కోదండరామయ్య, మామిడాల శ్రీనివాసులు, ముసునూరు వారి పాలెం కు చెందిన ముసునూరు రామ్మోహన్ రెడ్డి, గోళ్ళ సుధీర్ యాదవ్, పైన పురం కు చెందిన టిడిపి నాయకులు రమేష్, దొ రువుల పాలెం పంచాయతీకి చెందిన 37 కుటుంబాలు టిడిపిలో చేరినట్టు ఆ గ్రామ నాయకురాలు సురేఖ తెలిపారు. మంత్రి కాకాని గోవర్ధన్ రెడ్డి అండతో తమ గ్రామాల్లో నాయకులు చేస్తున్న అరాచకాలను తట్టుకోలేక టిడిపిలో చేరుతున్నట్టు నాయకులు తెలిపారు.

ఆర్టీసి ఉద్యోగి వెంకటస్వామికి పదవీ విరమణ సన్మానం

విశాలాంధ్ర -రాపూరు : రాపూరు ఆర్టీసీ డిపోలో ఎల్‌హెచ్‌గా పనిచేసి పదవీవిరమణ చేసిన సిహెచ్ వెంకటస్వామిని రాపూరు డిపో నెషనల్ మజ్దూర్ యూనియన్ కమిటీ ఘనంగా సన్మానించారు. ఈ సందర్భంగా ఏర్పాటు చేసిన సభలో ఎన్.ఎంయు డిపో సెక్రటరీ ఎ.వి రమణయ్య మాట్లాడుతూ వెంకట స్వామి 36సం.లు ఆర్టీసిలో ఉద్యోగం చేసి ఎలాంటి సమస్యలు లేకుండా అందరితో కలసి పనిచేసి మంచి ఎల్‌హెచ్‌గా పేరు తెచుకున్నారని చెప్పారు. ఈ సభను ఉద్దేశించి అకౌంటెంట్ భాస్కర్ మాట్లాడుతూ వెంకటస్వామి 36సం. సర్వీస్ చేసి ఆరోగ్యంగా పదవి విరమణ చేయడం చాలా ఆనందంగా ఉందన్నారు. గ్యారేజి సెక్రటరీ కె.సుధాకర్ మాట్లాడుతూ వెంకటస్వామి గ్యారేజిలో అతని సేవలు చాలా గొప్పవని కొనియాడారు. ఈ సభలో ఎఎంఎఫ్ శ్రీనివాసరావు, కరీముల్లా, ఎస్‌టిఐ అహ్మద్, గ్యారేజి ప్రెసిడెంట్ వి.హరిబాబు గ్యారేజి కమిటి అధిక సంఖ్యలో ఉద్యోగులు పాల్గొని వెంకటస్వామిని ఘనంగా సన్మానించారు.

పేద ఓసి కమ్యూనిటీ ప్రజలు అలోచించి ఓటు వేయండి- పఠాన్

విశాలాంధ్ర - రాపూరు : పేద ఓసి కమ్యూనిటీ ప్రజలు అలోచించి ఓటు వెయ్యాలని రాపూరు మండల ఆర్ష్ వెల్ఫేర్ అసోసియేషన్ అధ్యక్షులు పఠాన్ నూరెనభి తెలియజెసారు. ఈ సంద ర్భంగా పఠాన్ తెలియజెస్తూ, వైఎస్‌ఆర్ సిపిప్రభు త్వ సీఎం జగన్మోహన్ రెడ్డి అన్ని వర్గ లలో పేద నిరుద్యోగులను ఆదుకోం టామని చెప్పి పేద ఓసి లు రెడ్డి, నా యుడు, బ్రాహ్మన్స్, ఆర్య వైస్యులు, కాపులు, రాజులు, సయ్యద్, పఠాన్, మొగల్ లకు 10%ఈ డబ్లూఎస్ రిజర్వేషన్ (ఆర్థికంగా వెనుక బడిన అగ్రకుల కుల వర్గ రిజర్వేషన్) 1,30, 000 సచివాలయ ఉద్యోగలలోఅమలు చేయనందున 13,000 సచివాలయ జాబ్స్ 10%ఈడబ్లూఎస్ రిజర్వే షన్ లలో పేద ఓసి లు కోల్పోయన్నారు. ఇం కా పేదరికం లో వెళ్లినారని. కాబట్టి గత ప్రభుత్వనికి (వైస్సార్సీపీ పార్టీ కు)పేద ఓసి లు ఓట్లు కందని.వైఎస్‌ఆర్ సిపి ప్రభుత్వం రాష్ట్రంలో అన్ని మండలలో మేజర్ పంచాయతీ పరిధిలో గల 5 కాశీలో మీటర్ల లోపు గల అసైన్డ్ పట్టా పొలాలు గల బడుగు- బలహీన వర్గాలు గల ఎస్సీ, ఎస్టీ,బిసి, ముస్లిం మైనారిటీలు, పేద ఓసి కి చెందిన సన్న కారు పేద రైతులకు చెందిన అసైన్డ్ పట్టా పొలాలను రీ సర్వే ఆపడం జరిగింది. ఎందుకు పేదవారి పొలాలు లాక్కొని వారి అనుచరులకు ఇవ్వాలి అని పొలం విలువ పెరిగింది కాబట్టి నష్ట పరి హారం రైతులకు ఇవ్వకుండా పారిశ్రా మిక వేత్తలకు లక్షలకు, కోట్ల కు పొ లాలు అమ్ముకొంటుందో ఏమో? ఎందుకు అంటే ఎందుకు మేజర్ పం చాయతీ పరిధిలో గల 5 కె ఎం లోపు గల పొలాలకు రీ సర్వే ఎందుకు కాలయాపన చేసినారు? దాని అర్థం ఏమిటి వైస్సార్సీపీ పార్టీకే తెలియాలి? కాబట్టి పేద రైతులు వైస్సార్సీపీ పార్టీకు ఓట్లు వేయకండి ఆలోచించండని ఆర్ష్ వెల్ఫేర్ అసోసియే షన్ ప్రెసిడెంట్ పఠాన్ నూరెనభి తెలియజేసారు.

భవిత కేంద్రానికి ఫర్నిచర్, ఫిజియోథెరపీ పరికరాలు

విశాలాంధ్ర-అనంత సాగరం: మండలంలోని ఎస్సి ప్రాథమిక పాఠశాల లోని భవిత కేంద్రానికి ఆదివారం స్వర్ణ టోల్ వే ప్రాజెక్టు లిమిటెడ్ సహకారంతో ఫిజియోథెరపీపరికరాలు, ఫర్నిచర్ వచ్చినట్లు ఎంఈఓ 2 కాటంరెడ్డి ప్రభాకర్ రెడ్డి తెలిపారు. ఫిజియోథెరపీ పరికరాలు వినికిడి, వికలాంగుల విద్యార్థులకు ఉపయోగిస్తామని తెలిపారు. ఈ కార్యక్రమంలో ఐఆర్పి ఉపాధ్యాయులు నరసింహ, బాలహరిత పాల్గొన్నారు.

క్రైస్తవ సోదరులకు ఈస్టర్ శుభాకాంక్షలు

విశాలాంధ్ర-ఉదయగిరి : స్థానిక బర్డిట్ మెమోరియల్ సెంటినరీ బాప్టిస్ట్ చర్చిలో ఈస్టర్ వేడుకలు ఆదివారం ఘనంగా నిర్వహించారు ఈ సందర్భంగా వైయస్సార్ కాంగ్రెస్ పార్టీ శాసనసభ అభ్యర్థి మేకపాటి రాజగోపాల్ రెడ్డి పాల్గొని ప్రత్యేక ప్రార్థనలు చేశారు అనంతరం క్రైస్తవ సోదర సోదరీమణుల కి ఈస్టర్ శుభాకాంక్షలు తెలిపారు. సందర్భంగా ఆయన మాట్లాడుతూ శాంతికి ప్రేమకు మానవత్వానికి త్యాగానికి ప్రతీక ఈస్టర్ పండుగని అన్నారు. ఈ కార్యక్రమంలో మాజీ సొసైటీ అధ్యక్షులు మూలే వినయ్ రెడ్డి రాష్ట్ర సాహిత్య అకాడమీ డైరెక్టర్ అక్కి భాస్కర్ రెడ్డి మాజీ సర్పంచ్ సుబ్బారెడ్డి అక్కుల్ రెడ్డి ప్రసాద్ సలీం రాజా తదితరులు పాల్గొన్నారు

వివాహ వేడుకల్లో మేకపాటి

విశాలాంధ్ర -ఉదయగిరి : మండల పరిధిలోని బీజంపల్లి గ్రామంలో స్థానిక జడ్పిటిసి మోడీ రామాంజనేయులు అన్న కుమార్తె వివాహానికి మాజీ పార్లమెంట్ సభ్యులు మేకపాటి రాజమోహన్ రెడ్డి వెసీపీ శాసనసభ అభ్యర్థి మేకపాటి రాజ గోపాల్ రెడ్డి కలిసి ఆదివారం వాహానికి హాజరై నూతన వధూవరులను ఆశీర్వదించారు. అనంతరం కొత్తపల్లిలోని మూల వినయ్ రెడ్డి నివాసానికి వెళ్లి రాజకీయాలపై చర్చించారు. రానున్న ఎన్నికల్లో పార్టీ విజయం సాధించేందుకు తీసుకోవలసిన చర్యలను వివరించారు. ఈ కార్యక్రమంలో వైసీపీ యువ నేతలు మేకపాటి అభినయ రెడ్డి, మాజీ సొసైటీ అధ్యక్షులు మూల వినయ్ రెడ్డి, జిల్లా కో-ఆప్షన్ నెంబర్ షేక్ గాజుల తాజుద్దీన్, వైసీపీ జిల్లా ఎగ్జిక్యూటివ్ నెంబర్ దొంతిరెడ్డి జయసింహారెడ్డి తదితరులు పాల్గొన్నారు.

పూసల సంఘం ఆర్థిక సహాయం

విశాలాంధ్ర-కొండాపురం : ఉదయగిరి నియోజకవర్గం సీతారాంపురం మండలం అవారి పల్లి గ్రామ వాస్తవ్యులు చెప్పలి సుబ్బారావు చిన్న కుమారుడికి అనారోగ్యం కారణంగా సర్వస్వాన్ని అమ్మి ఖర్చు పెట్టినప్పటికీ ఇంకా నయం కాలేదు. ఉండడానికి ఇల్లు లేక మూడు పూటలా తిండి లేనటువంటి పరిస్థితి దారుణమైనటువంటి పరిస్థితిలో ఆ కుటుంబం ఉంది. పలువురు నాయకులను కలిసిన ఫలితం లేదని వాపోతున్నారు. ఎవరో కొండాపురం లోని పూసల సంఘానికి వెళితే నీకు ఎంతో కొంత ఆర్థిక సహాయం చేస్తారని చెప్పడంతో పెద్ద చెప్పలి సుబ్బారావు చార్జికి డబ్బులు లేనటువంటి పరిస్థితి. ఎలాగోలాగా లిఫ్ట్ అడుగుతూ కొండాపురం లోని పూసల సంఘానికి చేరుకున్నారు. తమ పరిస్థితులను దృష్టిలో ఉంచుకుని పూసల సంఘం వారు ఏదైనా కొంత సహాయం చేయవలసిందిగా కోరారు. అందుకు చలించిపోయినటువంటి పూసల సంఘం వారు వెంటనే పెద్దలతో సంప్రదించి అన్ని కుటుంబాల సహకారంతో రూ.10, 200 సేకరించి కొండాపురం పూసల సంఘం టీం అందజేశారు. ఈ కార్యక్రమంలో పొదిలి రాము లక్ష్మణ్ మునగాల సుధాకర్ మునగాల నాగేశ్వరావు తదితరులు ఉన్నారు.

ప్రశాంతమ్మకు పెరుగుతున్న మద్దతు

విశాలాంధ్ర బ్యూరో నెల్లూరు : కోవూరు టీడీపీ-జనసేన-బీజేపీ ఉమ్మడి ఎమ్మెల్యే అభ్యర్థి వేమిరెడ్డి ప్రశాంతిరెడ్డి ఆధ్వర్యంలో టీడీపీలో చేరికలు ఉధృతమవుతున్నాయి. వైసీపీ నుంచి టీడీపీలోకి నాయకులు భారీగాచేరుతున్నారు. టీడీపీ నాయకులు మల్లారెడ్డి ఆధ్వర్యంలో కోవూరు మండలం పాటూరు బిట్-2 వైస్ ఎంపీపీ జి.సాయిలక్ష్మి, వెంకటరమణయ్య పార్టీలో చేరారు. అదేవిధంగా టీడీపీ నాయకులు శ్రీధర్ నాయుడు ఆధ్వర్యంలో కోవూరు మండలం గంగవరం గ్రామానికి చెందిన 8వ వార్డు మెంబర్ మానికాల శ్రీహరి టీడీపీలో చేరారు. వేమిరెడ్డి ప్రశాంతిరెడ్డి పార్టీ కండువా వేసి ఆహ్వానించారు. పార్టీలో చేరిన వారికి తప్పకుండా సముచిత స్థానం ఉంటుందన్నారు. ఈ ఎన్నికల్లో ప్రతి ఒక్కరూ కష్టపడిపని చేయాలని వారికి సూచించారు.

18 డివిజన్లో ప్రతిపక్షాలకు షాక్

విశాలాంధ్ర బ్యూరో నెల్లూరు : నెల్లూరు రూరల్ నియోజకవర్గంలోని 18వ మున్సిపల్ కార్పొరేషన్ డివిజన్లో ప్రతిపక్ష పార్టీలకుభారీ షాక్ తగిలింది. రూరల్ నియోజకవర్గంలో జరిగిన అభివృద్ధి కార్యక్రమాలకుఆకర్షితులైన ప్రతిపక్షపార్టీలైనటీడీపీ, బీజేపీ,జనసేన, వామపక్ష పార్టీలనుండి 50 మంది నాయకులు, కార్యకర్తలు నెల్లూరు రూరల్ వైసీపీ ఎమ్మెల్యే అభ్యర్థి ఆదాల ప్రభాకర్ రెడ్డి సమక్షంలో వైస్సార్సీపీలో చేరారు. నెల్లూరు రూరల్ నియోజకవర్గంలో జరిగిన అభివృద్ధి సంక్షేమ కార్యక్రమాలకు ఆకర్షితులై వైయస్సార్ కాంగ్రెస్ పార్టీకి అండగా ఉండేందుకు, నెల్లూరు అభివృద్ధికి సహకారం అందించేందుకు స్వచ్ఛందంగా పార్టీలో చేరేందుకు ముందుకు వచ్చిన టిడిపి, బిజెపి, జనసేన, వామపక్షాల నాయకులు కార్యకర్తలను రూరల్ వైఎస్ఆర్సిపి ఎమ్మెల్యే అభ్యర్థి ఆదాల ప్రభాకర రెడ్డి మనస్ఫూర్తిగా అభినందించి వైసిపి కండువా కప్పి పార్టీలోకి సాదరంగా ఆహ్వానించారు. స్వచ్ఛందంగా పార్టీలో చేరిన వారికి సముచిత గౌరవంతోపాటు తగిన ప్రాధాన్యత ఇస్తామన్నారు. వారికి భవిష్యత్ లో ఎటువంటి ఇబ్బంది వచ్చిన తాను అన్నివిధాల అండగా ఉంటా నని రూరల్ వైసీపీ ఎమ్మెల్యే అభ్యర్థి ఆదాల ప్రభాకర్ రెడ్డి వ్యాఖ్యా నించారు. 18వ డివిజన్ కార్పొరేటర్ టీ. అశోక్ నాయుడు ఆధ్వర్యంలో జరిగిన ఈ చేరికల కార్యక్రమంలో నగర మేయర్ పొట్లూరు స్రవంతి జయవర్ధన్, జిల్లా వైస్సార్సీపీ ప్రధానకార్యదర్శి వేలూరు శివసునీల్ రెడ్డి, జేసీఎస్ కన్వీనర్ దారావంశీ, పుట్టా విజయ కుమార్ రెడ్డి,మారంరెడ్డి కుమార్ రెడ్డి, రామకృష్ణారెడ్డి, ఎద్దల వెంకటేశ్వర్లరెడ్డి, తదితరులతోపాటుస్థానిక వైయస్సార్ కాంగ్రెస్ పార్టీ నాయకులు, కార్యకర్తలు పాల్గొన్నారు.

విశ్వబ్రాహ్మణుల సమస్యల పరిష్కారానికి కృషి

ఆత్మకూరు టిడిపి ఎమ్మెల్యే అభ్యర్థి ఆనం రామనారాయణ రెడ్డి

విశాలాంధ్ర- నెల్లూరు టౌన్ : విశ్వబ్రాహ్మణుల సంక్షేమానికి కృషి చేస్తామని ఆత్మకూరు టిడిపి ఎమ్మెల్యే అభ్యర్థి ఆనం రామనారాయణరెడ్డి హామీ ఇచ్చారు. నెల్లూరు జిల్లా విశ్వబ్రాహ్మణ సేవా సంఘం నాయకులు ఆదివారం నెల్లూరులో ఆనం రామనారాయణరెడ్డిని మర్యాదపూర్వకంగా కలిశారు. ఈ సందర్భంగా రామ నారాయణ రెడ్డి మాట్లాడుతూ విశ్వబ్రాహ్మణుల సమస్యలపై వారి సంక్షేమానికి ఏమి చేయాలో టిడిపి అధినేత చంద్రబాబుతో చర్చిస్తామని తెలిపారు. కార్యక్రమంలో జిల్లా అధ్యక్షుడు ఆగర సుబ్రహ్మణ్యం, వర్కింగ్ ప్రెసిడెంట్ ఆర్కాట్ కుమార్, ప్రధాన కార్యదర్శి పేట విజయ చారి, యువజన అధ్యక్షుడు సుమన్ ఆచారి, ఆర్గనైజింగ్ కార్యదర్శి పులికల్లు చిన్న బ్రహ్మయ్య, కార్యదర్శి రామకృష్ణ రాష్ట్ర నాయకురాలు భీమవరం నీరజ తదితరులు పాల్గొన్నారు

ఆరోవంతు ఓట్లు రాకుంటే డిపాజిట్ గల్లంతే !

- డిపాజిట్ అసెంబ్లీకి రూ.10 వేలు, పార్లమెంటుకు రూ.25 వేలు

విశాలాంధ్ర - కొండాపురం : ఎన్నికల నామినేషన్ల ప్రక్రియ ప్రారంభమైన తర్వాత, ఫలితాలు వచ్చాక తరచుగా వినపడే పదం డిపాజిట్ (ధరావతు) గల్లంతు. ఫలానా పార్టీకి, అభ్యర్థికి ఈసారి డిపాజిట్ రాదు అనే మాటను తరచుగా వింటుంటాం. ఫలితాల తర్వాత అభ్యర్థికి డిపాజిట్ డబ్బులు తిరిగి వస్తే అది ప్రజాదరణకు గుర్తుగా భావిస్తారు. అసలు ధరావతు అంటే ఏమిటి? అభ్యర్థులు డబ్బులను రిటర్నింగ్ అధికారి వద్ద ఎందుకు డిపాజిట్ చేయాల్సి ఉంటుంది? అనే ఆసక్తికర అంశాలను తెలుసుకుందాం. ప్రజా ప్రాతినిధ్య చట్టం 1961 నిబంధనల ప్రకారం పోటీ చేసే అభ్యర్థులు నామినేషన్ వేసే సమయంలో రిటర్నింగ్ అధికారి వద్ద కొంత మొత్తం డిపాజిట్ చేయాల్సి ఉంటుంది. అభ్యర్థులు ఎన్నికల్లో సరదాగా పోటీ చేస్తే ఎన్నికల సంఘానికి అనవసర ఖర్చు పెరుగుతుంది. దీన్ని కట్టడి చేయడానికి కొంత మొత్తాన్ని డిపాజిట్ స్వీకరిస్తారు. అసెంబ్లీ ఎన్నికల్లో ఈ మొత్తం ఎస్సీ ,ఎస్టీ అభ్యర్థులకు రూ.5వేలు, ఇతరులకు రూ .10 వేలుగా ఉంటుంది. పార్లమెంట్ ఎన్నికలకు పోటీ చేసే అభ్యర్థుల డిపాజిట్ మొత్తం ఎస్సీ, ఎస్టీ అభ్యర్థులకు రూ.12,500, ఇతరులకు

రూ. 25 వేలుగా ఉంటుంది. డిపాజిట్ తిరిగి పొందాలంటే ఎన్నికల్లో నిలబడిన అభ్యర్థి నియోజకవర్గంలో నోటాకు పడిన ఓట్లు తీసివేయాలి.అనంతరం పోస్టల్ బ్యాలెట్ తో సహా అన్ని చెల్లుబాటు ఓట్లలో ఆరో వంతు ఓట్లను సాధించాల్సి ఉంటుంది. అంటే 100 ఓట్లకు గాను సుమారు 17 ఓట్లు అనగా 16.7 శాతం ఓట్లు పొందాలి. ఫలితాలు ప్రకటించిన అనంతరం సరిపడిన ఓట్లు పొందిన అభ్యర్థికి రిటర్నింగ్ అధికారి ధరావతును తిరిగి చెల్లిస్తారు. లేనిపక్షంలో ఆ నగదును ఎన్నికల సంఘం స్వాధీనం చేసుకుంటుంది.

వాలంటీర్ల వ్యవస్థపై టీడీపీ కక్షపూరిత ధోరణ :ఎమ్మెల్యే అభ్యర్థి ఆదాల

విశాలాంధ్ర బ్యూరో నెల్లూరు : 1వతేదీ టంఛన్గాఉదయం6గంటలకే పింఛన్ అందించేవాలంటీర్లపై టిడిపి కక్షపూరిత ధోరణి అవలంబిస్తుందని నెల్లూరు రూరల్ నియోజకవర్గం వైయస్సార్సీపీ ఎమ్మెల్యే అభ్యర్థి ఆదాల ప్రభాకర్ రెడ్డి ఆరోపించారు అవ్వతాతలు, వికలాంగులకు సకాలంలోఎటువంటిఅవినీతి లేకుండాపింఛన్లు అందించే వాలంటీర్ల వ్యవస్థపై తెలుగుదేశంపార్టీ కోర్టుకు, ఈసీకి ఫిర్యాదు చేయడం దుర్మార్గపు చర్య అని ఎమ్మెల్యే అభ్యర్థి ఆదాల వ్యాఖ్యానించారు.త్వరలోనేతెలుగుదేశంపార్టీదురాగతాలకుప్రజలుచమరగీతం పాడడం ఖాయమని ఎమ్మెల్యే అభ్యర్థిఆదాల ప్రభాకర్రెడ్డిపేర్కొన్నారు. త్వరలో జరగనున్న సాధారణ ఎన్నికల ప్రక్రియలో భాగంగా నెల్లూరు రూరల్ నియోజకవర్గంలో జగన్మోహన్ రెడ్డి ఆశీస్సులతో వైసీపీ ఎమ్మెల్యే అభ్యర్థిగా పోటీ చేస్తున్న ఆదాల ఆదివారం ఉదయం18వ మున్సిపల్ కార్పొరేషన్ డివిజన్లోని సర్వేపల్లి కాలువ కట్ట ప్రాంతంలో స్థానిక కార్పొరేటర్ టి అశోక్ నాయుడు ఆధ్వర్యంలో నిర్వహించిన ఇంటింటా ఎన్నికల ప్రచార కార్యక్రమాన్ని ప్రారంభించారు. ఈ సందర్భంగా ఆదాల మాట్లాడుతూ రానున్న ఎన్నికల్లో నెల్లూరురూరల్ నియోజకవర్గ నుండి తనను నెల్లూరు ఎంపీ అభ్యర్థిగా విజయసాయిరెడ్డిని మంచి మెజార్టీతో గెలిపించాలని కోరారు. వైస్సార్సీపీ ప్రభుత్వం ప్రవేశపెట్టిన సంక్షేమ పథకం లబ్ధి ప్రతి ఇంటికి చేరిందన్న విషయం స్థానిక ప్రజల మాటల్లో వ్యక్తం కావడం మంచి కీలకపరిణామంఅని ఆదాల వ్యాఖ్యానించారు. ఈ కార్యక్రమంలో జిల్లా వైఎస్ఆర్సిపి ప్రధాన కార్యదర్శి వేలూరు శివ సునీల్ రెడ్డి, జిల్లా మహిళా అధ్యక్షురాలు మహిళ మొయిల్ల గౌరీ, జేసిఎస్ దారా వంశీ, మారంరెడ్డి కుమార్రెడ్డి రామకృష్ణారెడ్డి, ఎద్దాల వెంకటేశ్వర్లురెడ్డి, పుట్టా విజయ్ కుమార్ రెడ్డి, పఠాన్ బాబు, షబీర్, అంకయ్య, ఖాదర్, సీనయ్య, కార్తీక్, మురళి, రియాజ్, మల్లి, వరదయ్యతదితరులుపాల్గొన్నారు.

నియోజకవర్గం దేదీప్యంగా వెలగాలని హోమం

విశాలాంధ్ర- కందుకూరు రూరల్ : దేదీప్యమానంగా రానున్న ఎన్నికల్లో తన ప్రస్థానాన్ని చాటాలని.. నియోజకవర్గంలోని ప్రజలు సుభిక్షంగా, శాంతి, సౌఖ్యములతో, సమున్నతంగా ఉండాలనే సంకల్పంతో., తెలుగుదేశం పార్టీ నెల్లూరు పార్లమెంటరీ నియోజకవర్గం ఉపాధ్యక్షులు, యువ నాయకులు, ఇంటూరి రాజేష్ ఆదివారం ఉదయం కందుకూరు లోని తన కార్యాలయంలో శాస్త్రోక్తంగా ప్రత్యేక పూజలు అత్యంత నిష్టా గరిష్టలతో నిర్వహించారు. ఈ పూజాది కార్యక్రమంలో భాగంగా మహా శక్తిశాలిని, సకలభీష్ట సిద్ధిప్రదాయిని, ప్రత్యంగిరా మహా మాతకు ప్రత్యేక పూజలు నిర్వహించారు. కార్యక్రమంలో రాజేష్ అభిమానులు, పెద్ద సంఖ్యలో పాల్గొన్నారు.

సోమిరెడ్డి శృతి రెడ్డి ముమ్మర ప్రచారం

విశాలాంధ్ర - మనుబోలు :మనుబోలు మండలం బీసీ కాలనీలో నాలుగో రోజు సోమిరెడ్డి కోడలు శ్రుతిరెడ్డి ఎన్నికల ప్రచారం నిర్వహించారు. ఈ సందర్భంగా ఓటర్లను కలిసి ఈసారి సోమిరెడ్డి మామయ్యను గెలిపించాలని కోరారు. అనంతరం మీడియాతో మాట్లాడుతూ కాలనీలోమంచినీటి సమస్య ఉందని సాధారణ సమస్యలపై స్పందించని మంత్రి ఎందుకని ప్రశ్నించారు. ఇచ్చిన హామీలు నిలబెట్టుకోలేని మంత్రి కాకాణి వెంటనే సాధారణ సమస్యలను పరిష్కరించాలని డిమాండ్ చేశారు. అధికారంలోకి వచ్చిన ఆరు నెలల్లో బండేపల్లి కాలవ పనులు పూర్తి చేసి ఓట్లు అడుగుతానని చెప్పిన కాకాని నిన్న బండేపల్లి గ్రామంలో ప్రచారానికి వెళ్లి ఓట్లు ఎలా అడుగుతారని ప్రశ్నించారు. ఈసారి కాకానిపై గెలిచి సోమిరెడ్డి కుటుంబం అంటే ఏంటో చూపిస్తామని హెచ్చరించారు. తాము అధికారంలోకి రాగానే ఇచ్చిన హామీలకు కట్టుబడి అన్ని సమస్యలను పరిష్కరిస్తామని కోరారు. అనంతరం బీసీ కాలనీ డ్రైనేజీ వ్యవస్థ అద్వానంగా ఉందని మీడియా ముందు చూపి వాపోయారు. ఈ కార్యక్రమంలో టిడిపి మండల కన్వీనర్ రామకృష్ణారెడ్డి ,బిజెపి మండల కన్వీనర్ కృష్ణారెడ్డి, తిరుపతి పార్లమెంట్ తెలుగు యువత ప్రధాన కార్యదర్శి పచ్చిపాల రామిరెడ్డి, శాలివాహన కమిటీ కన్వీనర్ చల్లగిరి ప్రసాద్, దండు చంద్రశేఖర్ రెడ్డి, రమేష్ రెడ్డి, శివుడు రాజా, సానే వెంకట రమణయ్య, బండి కట్టు రవి, నాగరాజు, జనసేన నాయకులు ఎస్కే జాహీర్, జనసేన కార్యకర్తలు, పెద్ద ఎత్తున టిడిపి నాయకులు, కార్యకర్తలు ,మహిళలు, తదితరులు పాల్గొన్నారు.

అవ్వా తాతలపై "చంద్ర" పిడుగు..బుర్ర

విశాలాంధ్ర-కందుకూరు రూరల్ : వృద్ధులైన అవ్వా తాతలకు, వికలాంగులకు, ఒంటరి మహిళలకు, వితంతువులకు రాష్ట్ర ప్రభుత్వం అందిస్తున్న సామాజిక పెన్షన్లను వాలంటీర్లు పంపిణీ చేయకుండా తన తొత్తుల ద్వారా ఆపించిన

చంద్రబాబు నాయుడు దుర్మార్గుడని ఏ కోశాన మానవత్వం లేదని సమాజంలో బాధిత ప్రజలకు అందిస్తున్న పెన్షన్ పైన కూడా తన అక్కస్సును వెళ్ళగక్కిన చంద్రబాబు పిడుగు లాంటివాడని అన్ని వ్యవస్థలను సమాజాన్ని ధ్వంసం చేసే చంద్ర పిడుగు అని కందుకూరు వైఎస్ఆర్సిపి అభ్యర్థి బుర్రా మధుసూదన్ యాదవ్ ప్రకటనలో తీవ్రంగా ఆక్షేపించారు. ప్రతి ఇంటికి వెళ్లి కులము మతము ప్రాంతము పార్టీ చూడకుండా అర్హులైన వారందరికీ మూడు వేల రూపాయల చొప్పున జగనన్న అందించిన వైయస్సార్ పెన్షన్ కానుకను ప్రతి నెల ఒకటవ తారీఖున వారి గడప ముంగిటకు వెళ్లి అందించిన వాలంటరీలను వారి సేవలను నిలిపివేయమని పచ్చ పార్టీలు వారి తొత్తు పార్టీలు వారి అనుకూల మీడియాలు వారి జేబు సంస్థలు ఎన్నో అడ్డంకులు సృష్టించారు. వృద్ధుల పట్ల ఒంటరి మహిళల పట్ల వితంతువుల పట్ల పచ్చ పార్టీ స్వభావం బహిర్గతమైనది వారికి తగిన బుద్దిని ప్రజలే చెబుతారు. అడ్డంకులను అధిగమించి తిరిగి జగనన్న పాలనలో మరింత సంక్షేమ, సామాజిక సేవలను వృద్ధులకు మహిళలకు బడుగు బలహీన వర్గాల ప్రజలకు పేద వర్గాలకు అందిస్తాము అని ఈ సందర్భంగా తెలియజేశారు.

నాగర్భమ్మ ,గంగమ్మ తల్లి పొంగళ్ళు కార్యక్రమంలో మంత్రి కాకాణి

విశాలాంధ్ర -మనుబోలు : మనుబోలు గ్రామ దేవత పోలేరమ్మకు ఆదివారం మనుబోలు ఉప సర్పంచ్ జేసియస్ మండల కన్వీనర్ కడివేటి చంద్రశేఖర్ రెడ్డి మనుబోలమ్మకు పొంగళ్ళు పెట్టుకున్నారు.ఈ కార్యక్రమానికి మంత్రి కాకాని విచ్చేశారు. పూజల అనంతరం ప్రసాదాలు అందజేసిన ఆలయ అర్చకులు సాయికుమార్ శర్మ .అదేవిధంగా నాగర్భమ్మా ,గంగమ్మ తల్లిని మంత్రి కాకాని దర్శించుకున్నారు. ఈ కార్యక్రమంలో ఎంపీపీ వజ్రమ్మ, ఎంపీటీసీ రాజేశ్వరి ,ఏడెం మల్లికార్జున్ రెడ్డి, ముంగర రవీందర్ రెడ్డి, కొండూరు రామచంద్రారెడ్డి, ఉప్పలపాటి రమేష్, హర్షవర్ధన్ రెడ్డి, దువ్వూరు సుధాకర్ రెడ్డి,గిదంటి రమణయ్య, కోటేశ్వరరావు ఆవుల తులసి, వైయస్సార్ జిల్లా సేవాదళ్ సెక్రెటరీ గుంజి రమేష్,పెద్ద ఎత్తున వైసిపి నాయకులు కార్యకర్తలు పాల్గొన్నారు.